సాక్షి కాకినాడ

శుక్రవారం । 5 । ఏప్రిల్ । 2024



వెండి వస్తువుల సమర్పణ

పెరవలి: అన్నవరప్పాడు శ్రీ వేంకటేశ్వరస్వామికి నాగిరెడ్డి మురళీకృష్ణ దంపతులు (పిట్టల వేమవరం) 2.50 కిలోల వెండితో తయారు చేయించిన శంఖం, చక్రం, జల్లెడ సమర్పించారు.



రూ.1,00,116 విరాళం

అన్నవరం: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి చోడే అప్పారావు (కాకినాడ) గురువారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.



న్యూస్‌రీల్

రత్నగిరికి పోటెత్తిన భక్తులు



సత్యదేవుని వ్రతాలాచరిస్తున్న నవదంపతులు, భక్తులు

అన్నవరం: రత్నగిరికి గురువారం భక్తులు పోటెత్తారు. బుధవారం రాత్రి, గురువారం ఉదయం రత్నగిరిపై 50కి పైగా వివాహాలు జరిగాయి. ఇవే ముహూర్తాల్లో వివిధ ప్రాంతాల్లో వివాహాలు చేసుకున్న వారు కూడా స్వామివారి ఆలయానికి తరలివచ్చారు. వీరందరూ వ్రతాలాచరించి సత్యదేవుని దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, వ్రత, విశ్రాంత మండపాలు నవ దంపతులు, వారి బంధుమిత్రులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకూ భక్తుల రద్దీ కొనసాగింది. సుమారు 40 వేల మంది స్వామివారిని దర్శించి, పూజలు చేశారని అధికారులు తెలిపారు. వ్రతాలు రెండు వేలు జరిగాయి. ఉచిత దర్శనానికి గంట, ప్రదక్షిణ దర్శనానికి అరగంట సమయం పట్టింది. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులంలో ప్రదక్షిణ చేసి, రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి, పూజలు చేశారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.40 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు, శంకరుడు నిజరూపంలో దర్శనమిచ్చారు.

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

కాకినాడ లీగల్: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ పోతురాజు సునీతను సస్పెండ్ చేశారు. జిల్లా రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులుతో పాటు సహోద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు విధి నిర్వహణలో అలసత్వం వహించినందుకు ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ ఆదేశాలు పంపారు. ఇందులో భాగంగా సునీతను సస్పెండ్ చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీఐజీ ఎ.నాగలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



జేసీ రామసుందర్‌రెడ్డి

కాకినాడ సిటీ: జిల్లాలోని 214 రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్‌బీకే) రబీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రం పెదపూడి మండలం జి.మామిడాడ-4 ఆర్‌బీకేలో ప్రారంభమైందన్నారు. వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు ధాన్యం నమూనాల సేకరణను పరిశీలించి, తేమ శాతం ఇతర వ్యర్థాల శాతాన్ని పరీక్షించి, సగటు నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహనా కల్పించారని వివరించారు. రైతుల ధాన్యాన్ని తూకం కూడా వేయించామని తెలిపారు. తేమ శాతం 17, వ్యర్థాలు, మట్టి, రాళ్లు, చెత్త వంటివి ఒక శాతం మించకుండా, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 5 శాతం మించకుండా, పరిపక్వత కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యం 3 శాతం మించకుండా, ఎ-గ్రేడ్ ధాన్యంలో తక్కువ రకం ధాన్యం 6 శాతం మించకుండా ఉండాలని వివరించారు. ఈ ప్రమాణాల్లో ఉన్న ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు ఆర్‌బీకేల వద్ద కొనుగోలు చేస్తారని తెలిపారు. సాధారణ రకం (75 కేజీలకు) రూ.1,637, గ్రేడ్-ఎ రకం (75 కేజీలకు) రూ.1,652 చొప్పున కనీస మద్దతు ధర చెల్లిస్తారని పేర్కొన్నారు. తెలిపారు. ధాన్యం కొనుగోలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని జేసీ రామ్‌సుందర్‌రెడ్డి స్పష్టం చేశారు.



గొల్లప్రోలు-6 సచివాలయంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది



కాకినాడ రూరల్ తూరంగి-2 సచివాలయంలో లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న సిబ్బంది

పింఛన్.. పంచెన్

- ఒకటిన్నర రోజుల్లోనే 75.47 శాతం పింఛన్ల పంపిణీ
- వేగంగా పని చేస్తున్న సచివాలయ సిబ్బంది
- సచివాలయాలకు రాలేని వారికి ఇళ్ల వద్దనే పంపిణీ
- ఫలించని చంద్రబాబు కుట్ర
- వలంటీర్ల ద్వారా పంపిణీని అడ్డుకున్న బాబుకు పింఛన్‌దార్ల శాపనార్థాలు

కాకినాడ సిటీ: సుమారు నాలుగున్నరేళ్లుగా వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే ఠంచన్‌గా పింఛన్ అందుకుంటున్న అవ్వాతాతలకు రెండు రోజులుగా మళ్లీ పాత కష్టాలు మొదలయ్యాయి. టీడీపీ అధినేత చంద్రబాబు అండ్ కో నిర్వాకంతో వలంటీర్లను పింఛన్ల పంపిణీ బాధ్యతల నుంచి ఎన్నికల కమిషన్ తప్పించిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెలలో లబ్ధిదారులకు ఇంటివద్ద పింఛన్ల పంపిణీ నిలిచిపోయింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి, పింఛన్‌దార్లకు ఇబ్బందులు లేకుండా పక్కా చర్యలు తీసుకుంది. ప్రత్యామ్నాయంగా గ్రామ/వార్డు సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ఫలితంగా పింఛన్‌దారులకు పింఛన్లు అందకుండా చేసి, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు చంద్రబాబు పన్నిన కుట్రలు ఫలించలేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛన్‌దారులకు పింఛన్లు సక్రమంగా పంపిణీ చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఒకవైపు ఎండ తీవ్రతతో పింఛన్‌దారులు కొద్దిపాటి ఇబ్బందులు పడినా.. వారికి సచివాలయ సిబ్బంది వెంటవెంటనే పింఛన్లు అందించి పంపించడంలో సఫలీకృతులయ్యారు. సచివాలయాలకు రాలేని తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే అందజేస్తున్నారు. చంద్రబాబు అండ్ కో కుట్రల కారణంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, డప్పు, చర్మకార, కల్లుగీత తదితర పింఛన్లు పొందే వారు వ్యయ ప్రయాసల కోర్చి సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. భగభగ మండుతున్న ఎండలో కాలినడకన సచివాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు పాత కష్టాలు తిరిగి తెచ్చిపెట్టిన చంద్రబాబును వారు శాపనార్థాలు పెడుతున్నారు. తమపై టీడీపీ కక్ష కట్టిందంటూ మండిపడుతున్నారు.

2,40,505 మందికి పంపిణీ

గ్రామ/వార్డు సచివాలయాల్లో పింఛన్ల పంపిణీకి బుధవారం మధ్యాహ్నం నుంచి శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం నుంచే లబ్ధిదారులు సచివాలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి పింఛన్లు తీసుకున్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 2,81,378 మందికి రూ.83.30 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా గురువారం సాయంత్రం 6.25 గంటల సమయానికి 2,40,505 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. అంటే సచివాలయ సిబ్బంది ఒకటిన్నర రోజుల్లోనే 75.47 శాతం మందికి పింఛన్లు అందజేశారు.

గతం.. దైవాధీనం

గత టీడీపీ పాలనలో గ్రామ పంచాయతీలు ఉండటం, లబ్ధిదారులకు ఒకేచోట పింఛన్లు ఇవ్వడంతో 15 రోజులకు కూడా పింఛన్ అందే పరిస్థితి ఉండేది కాదు. కొంతమందికి పింఛన్ రావడం అనేది దైవాధీనంగా ఉండేది. వస్తే వచ్చినట్లు, లేకపోతే లేనట్లు అన్న చందంగా ఉండేది. వృద్ధులు, దివ్యాంగులు అనే కనికరం లేకుండా అప్పట్లో ఇబ్బందులు పెట్టేవారు. పింఛన్ డబ్బు కోసం వచ్చిన పలువురు అప్పట్లో ప్రాణాలు కూడా కోల్పోయేవారు. ఈ ఇబ్బందులన్నీ ప్రజాసంకల్ప యాత్రలో తెలుసుకున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రతి 2 వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేసింది. మేజర్ పంచాయతీల్లో మూడు నుంచి ఐదు సచివాలయాలు, మైనర్ పంచాయతీల్లో రెండు నుంచి మూడు గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. అలాగే, నగరపాలక సంస్థ, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ప్రతి డివిజన్‌కు ఒకటి చొప్పున వార్డు సచివాలయం ఏర్పాటు చేశారు. దీంతో పాటు ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారు. ఈ వ్యవస్థల ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్లు అందించేలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతే కాదు.. లబ్ధిదారులు అనారోగ్యం, ఇతర కారణాలతో వేరే ప్రాంతాల్లో ఉన్నా.. అక్కడకు వెళ్లి మరీ వలంటీర్లు పింఛన్లు అందించేవారు. ఫలితంగా పింఛన్ల కోసం పండుటాకులు పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా ఉండేది. వలంటీర్ వ్యవస్థతో ఒక్క రోజులోనే 98 శాతం వరకూ కూడా పింఛన్లు పంపిణీ చేసేవారు. చంద్రబాబు పుణ్యమా అంటూ పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను తప్పించడంతో రెండు రోజులుగా సచివాలయాల వద్ద పండుటాకులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి మళ్లీ ఏర్పడింది.

రెండు రోజుల్లో 75.47 శాతం పంపిణీ



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయాల్లోనే కార్యదర్శుల ద్వారా పెన్షను పంపిణీ చేస్తున్నాం. బుధవారం సాయంత్రం ఈ ప్రక్రియ ప్రారంభమైంది. పూర్తి స్థాయిలో గురువారం ప్రారంభమైంది. సచివాలయాలకు వచ్చే పింఛన్‌దారులకు అక్కడే ఇస్తున్నాం. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా షామియానాలు ఏర్పాటు చేసి, మంచినీటి సౌకర్యం కల్పించాం. సచివాలయాలకు రాలేని వారికి, బయటకు రాలేని వారికి, కిడ్నీ బాధిత పింఛన్‌దారుల ఇళ్లకు సచివాలయ ఉద్యోగులే వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. గురువారం సాయంత్రం 6.25 గంటలకు 75.47 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. ఈ నెల 6వ తేదీలోపు 100 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– కె.శ్రీరమణి, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కాకినాడ

కోడ్ అమలులో కంట్రోల్ రూమ్ కీలకం



ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ నివాస్

కాకినాడ సిటీ: ఎన్నికల కోడ్ అమలు పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ పాత్ర చాలా కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు. కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమును గురువారం ఆయన సందర్శించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు వెబ్ కాస్టింగ్, వివిధ మీడియా చానళ్లలో ప్రసారమవుతున్న వార్తాంశాల పర్యవేక్షణ, సువిధ కౌంటర్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇప్పటి వరకూ పొందిన అనుమతులు తదితర వివరాలు ఆరా తీశారు. హెల్ప్ డెస్క్ ద్వారా ఓటర్లకు అందించే సదుపాయాలు, 1950 కాల్ సెంటర్, ఓటర్ల జాబితాలో వివరాలు, సీ-విజిల్ కౌంటర్ ఫ్లయింగ్ స్క్వాడ్ పని తీరు వంటి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ, కంట్రోల్ రూమ్ ద్వారా న్యూస్ చానెల్స్, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను నిరంతరం పరిశీలించి, జిల్లాకు సంబంధించిన అంశాలను ముందుగానే గుర్తించి, అధికార యంత్రాంగాన్ని, రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం చేస్తారని చెప్పారు. సోషల్ మీడియా వార్తాంశాలను సక్రమంగా పర్యవేక్షించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద జరుగుతున్న తనిఖీని పరిశీలించేందుకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోవడానికి హెల్ప్ డెస్క్‌తో పాటు టోల్ ఫ్రీ నంబర్ 1950తో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. వివిధ ప్రచారాలకు అభ్యర్థులకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు సువిధ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిశీలనకు సీ-విజిల్ కౌంటర్ కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కౌంటర్ ద్వారా అందిన ఫిర్యాదులపై ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు సమాచారం అందించి వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నివాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పేనాయక్, హౌసింగ్ పీడీ ఎస్‌వీవీ సత్యనారాయణ, కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి, డిప్యూటీ కలెక్టర్ డి.భారతి తదితరులు పాల్గొన్నారు.

రెప్పపాటు ఖరీదు రెండు ప్రాణాలు

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- లారీ నిలిచిన రెండు నిమిషాలకే ప్రమాదం
- లారీ కిందకు దూసుకుపోయిన కారు
- ముందుభాగంలో ఇరుక్కున్న మృతదేహాలు



క్రేన్ సహాయంతో కారును బయటకు లాగుతున్న దృశ్యం



కుటుంబ సభ్యులతో మృతుడు సుబ్రహ్మణ్యం (ఫైల్)



మృతుడు పల్లయ్య చౌదరి (ఫైల్)



కొడుకు, మేనల్లుడు మృతదేహాలను చూసి రోదిస్తున్న సుబ్రహ్మణ్యం తల్లి వరలక్ష్మి

గండేపల్లి: అసలే హైవే.. ఆపై అతివేగం... వీటికి తోడు నిద్రతో కళ్లు మూతపడడంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. లారీ నిలిచిన రెండు నిమిషాలకే మృత్యువు ఇద్దరిని బలి తీసుకుంది. జగ్గంపేట సీఐ ఎస్.లక్ష్మణరావు కథనం ప్రకారం.. హనుమాన్ జంక్షన్‌లో నివాసం ఉంటూ రొయ్యల ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట సమీపంలోని కొడమంచలికి చెందిన తమ్మిన సుబ్రహ్మణ్యం (42), అతని మేనత్త కొడుకు చేకూరి పల్లయ్య చౌదరి (52) కలిసి కోరుకొండ సమీపంలోని దోసకాయపల్లిలో బంధువుల ఇంటికి వివాహ కోసం వచ్చారు. గురువారం ఉదయం సత్యనారాయణమూర్తి దర్శనార్థం అన్నవరం వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు.

కోల్‌కతా నుంచి హనుమాన్ జంక్షన్‌కు డీఓపీ (చేపల మేత) లోడుతో వెళుతున్న లారీని గండేపల్లి మండలం తాళ్లూరు శివారు కార్తికేయ రెస్టారెంట్ వద్ద డ్రైవర్ సుభాష్‌ఘోష్ భోజనం కోసం నిలిపాడు. లారీ నిలిపిన రెండు నిమిషాలకే మృతులు ప్రయాణిస్తున్న కారు వేగంగా వచ్చి లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టి అడుగు భాగంలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న సుబ్రహ్మణ్యం, పల్లయ్యచౌదరి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలం వద్దకు చేరుకున్న గండేపల్లి ఎస్సై ఎస్.రామకృష్ణ తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్‌తో లారీ వెనుక భాగంలో చిక్కుకున్న కారును బయటకు లాగి, అందులోని మృతదేహాలను బయటకు తీయించారు. పోస్టుమార్టం కోసం పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్టు తెలిపారు. రోడ్డు సేఫ్టీ వాహన సిబ్బంది సతీష్, రోడ్డు మెయింటెనెన్స్ సిబ్బంది ప్రమాదానికి గురైన కారును పక్కకు తీయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మృతులిద్దరూ సమీప బంధువులు కావడంతో జగ్గంపేట మండలం సీతానగరం, దోసకాయపల్లి గ్రామాల నుంచి వచ్చిన బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు సుబ్రహ్మణ్యం అత్తవారిది జగ్గంపేట మండలం సీతానగరం కావడంతో గతంలో ఇక్కడే ఉండేవారని, భార్య శ్వేత సమీపంలోని దేవి ఫిషరీస్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగం చేసేదని బంధువులు తెలిపారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారు. హనుమాన్ జంక్షన్ వద్ద ఇటీవల ఇల్లు కొనుగోలు చేసుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. సుబ్రహ్మణ్యం తల్లి వరలక్ష్మి కొడుకు మృతదేహాన్ని, తన ఆడపడుచు కొడుకైన పల్లయ్య చౌదరి మృతదేహాన్ని చూసి షాక్‌కు గురై అపస్మారక స్థితికి చేరుకున్నారు. మృతుడు సుబ్రహ్మణ్యానికి భార్య శ్వేత, కొడుకు సూర్య, కుమార్తె లలిత ఉన్నారు. మరో మృతుడు పల్లయ్య చౌదరి హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తున్నాడు. అతడికి భార్య వాణి, కూతురు మౌనిక, కొడుకు సాయి ఉన్నారు. మౌనిక అమెరికాలో ఉందని బంధువులు తెలిపారు.



విజేతగా నిలిచిన మహారాష్ట్ర టీమ్

ముగిసిన ప్రో-కార్ట్ రేసింగ్ పోటీలు

విజేత మహారాష్ట్ర టీమ్, రన్నర్‌గా రఘు కళాశాల



రేసింగ్ దృశ్యం

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య క్యాంపస్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి ప్రో-కార్ట్ రేసింగ్ సీజన్-4 పోటీలు గురువారంతో ముగిసినట్టు కళాశాలల వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, చెన్నై, తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన 13 టీమ్‌లకు గాను 350 మంది పాల్గొని తమ ప్రతిభను కనబరిచినట్టు పేర్కొన్నారు. నాలుగో రోజు గురువారం జరిగిన పోటీలలో విజేతగా మహారాష్ట్రకు చెందిన పీవీడీపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ట్రోజన్) టీమ్ నిలవడంతో రూ.లక్ష, విశాఖకు చెందిన రఘు ఇంజినీరింగ్ కళాశాల (ఎనిగ్మా) టీమ్ రన్నరప్‌గా నిలిచి రూ.50 వేల చొప్పున నగదు బహుమతులు గెలుపొందినట్టు తెలిపారు. అలాగే, ఎండ్యూరెన్స్ విన్నర్‌గా పీవీడీపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూ.85 వేలు, రన్నర్‌గా రఘు ఇంజినీరింగ్ కళాశాల రూ.50 వేల చొప్పున నగదు బహుమతులు గెలుపొందినట్టు తెలిపారు. వివిధ అంశాలలో పాయింట్ల ఆధారంగా నగదు బహుమతులతో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్స్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, డోలా సంజయ్, ఆదిరెడ్డి రమేష్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు శరవణన్, భీమేష్ రెడ్డి పాల్గొన్నారు.



- జేఎన్‌టీయూకే విద్యార్థుల ప్రతిభ
- ఈ ఏడాది 189 మందికి ఉత్తమ ర్యాంకులు

ప్రతిభకు గేట్ తెరిచారు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): అవకాశం వస్తే కార్పొరేట్ విద్యార్థుల కన్నా తామేమీ తక్కువ కాదని నిరూపించారు జేఎన్‌టీయూకే విద్యార్థులు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ తమ ప్రతిభకు 'గేట్' తెరిచారు. గత ఫిబ్రవరిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బెంగళూరు నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్)-2024లో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వర్సిటీలో అనుభవజ్ఞులైన ప్రతి ప్రొఫెసర్‌కూ ఆయా విభాగాల సబ్జెక్టుల బోధనపై క్యాలెండర్ రూపొందించి, పక్కాగా అమలు చేశారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని గేట్‌లో మంచి ర్యాంకులు సాధించారు. గత మూడేళ్ల కంటే అత్యుత్తమ ప్రతిభ చూపారు. ఈసీఈ విభాగానికి చెందిన యర్రు లక్ష్మీసాయికృష్ణ ఆలిండియా 10వ ర్యాంక్ సాధించాడు. సివిల్ విభాగం నుంచి 30 మంది, ఈఈఈ విభాగం నుంచి 65, సీఎస్ఈ నుంచి 25, కెమికల్ విభాగం నుంచి 8, పెట్రోలియం ఇంజనీరింగ్ నుంచి 6 చొప్పున విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. కోవిడ్ కారణంగా 2021లో విద్యార్థులకు రెగ్యులర్ తరగతులు లేకపోవడంతో ఉన్నత విద్యామండలి ఆ ఏడాది ఆన్‌లైన్‌లో గేట్ తరగతులు నిర్వహించగా, 21మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించారు. 2022లో 38 మంది, 2023లో 45 మంది ర్యాంకులు సాధించగా.. ఈ ఏడాది 189 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి, విజయబావుటా ఎగురవేశారు. గేట్‌లో ర్యాంకులు సాధించిన వారికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆయా విద్యా సంస్థల్లో ఎంటెక్ చదివే వారికి ప్రతి నెలా రూ.12,400 చొప్పున ఉపకార వేతనం అందిస్తారు.

మంచి ర్యాంకులు సాధిస్తున్నారు



ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్న విద్యార్థులకు కీలకంగా ఉన్న గేట్ పరీక్షలో మా విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉంది. గేట్ శిక్షణ తరగతులను ప్రతి విద్యార్థీ సద్వినియోగం చేసుకుని, మంచి ర్యాంకులు సాధించి, వర్సిటీ ప్రతిష్ట నిలిపారు. గేట్ స్కోర్ ఆధారంగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలతో పాటు ఆసియా దేశాల్లో ఎంఎస్, పీహెచ్‌డీ చేయవచ్చు. ఈ ర్యాంకు ఆధారంగా సింగపూర్‌లోని ప్రముఖ వర్సిటీలు సీట్లు ఇస్తున్నాయి.

– డాక్టర్ జీవీఆర్ ప్రసాద్‌రాజు, ఉప కులపతి, జేఎన్‌టీయూకే

ఐఐటీలో ఎంటెక్ చదువుతా..



గేట్‌లో 10వ ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉంది. బీటెక్‌లో 9.32 పాయింట్లతో ఉత్తీర్ణత సాధించి గేట్ పరీక్షకు సిద్ధమయ్యాను. ఐఐటీ ముంబైలో ఎంటెక్ తరువాత సెమీ కండక్టర్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఉన్నత స్థాయికి చేరడమే నా లక్ష్యం.

– వై.లక్ష్మీసాయికృష్ణ, గేట్ 10వ ర్యాంకర్

సెకండియర్ నుంచే అవగాహన



ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం నుంచే గేట్ పరీక్షపై అవగాహన కల్పిస్తాం. పాత పేపర్ల రివిజన్‌తో పాటు ప్రత్యేకంగా బోధిస్తాం. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాయిని మరింత పెంచారు. ఈ ఏడాది మరింత ప్రతిభ చూపడం సంతోషంగా ఉంది.

– డాక్టర్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్, జేఎన్‌టీయూకే

పరిశోధన రంగంపై ఆసక్తి



ఆలిండియా స్థాయి ఓపెన్ కేటగిరిలో 118వ ర్యాంక్ సాధించడం చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం కేంద్ర పరిశోధన సంస్థలో ఉద్యోగం చేస్తున్నాను. ఎంటెక్ చదివి పరిశోధన రంగంలో అగ్రస్థానంలో నిలవడమే నా ఆశయం.

– మీసాల సాయి దుర్గా కౌశిక్, 118వ ర్యాంక్

Karur Vysya Bank
Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

డివిజనల్ ఆఫీస్, డి.నెం.47-10-15, మొదటి అంతస్తు, ఎ.జి.అవెన్యూ,
పాలాక్స్ స్కూల్ ఎదురుగా, 2వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం-16

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసు

వీరికి :

ఋణగ్రహీత :1) మెస్సర్స్ శ్రీ వీర సాయి బిల్డ్ మార్ట్, ప్రొప్రయిటర్: శ్రీ మదద శ్రీనివాస రావు, తండ్రి: శ్రీ యం.రామారావు, 2/33/9, గ్రంథాలయం వీధి, పేర్రాజుపేట, కాకినాడ-533003. 2) శ్రీ మదద శ్రీనివాస రావు, తండ్రి: శ్రీ యం.రామారావు, డి.నెం.58-1-12/ఎ, మార్కెట్ వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533003. హామీదారులు: 3) శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ యం.సత్యానందం, డి.నెం.58-1-12/ఎ, చిన్న మార్కెట్ వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 4) శ్రీమతి రామలక్ష్మి కందుల, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ, 2-40, రెవిన్యూ కాలనీ, దీటిగ, ఇంద్రపాలెం, కాకినాడ-533006. 5) శ్రీ రామకృష్ణా రావు కొప్పుల, తండ్రి: శ్రీ కె.సీతారామయ్య, డి.నెం.8-61, పంచాయితీ వీధి, తురంగి, కాకినాడ-533016. 6) శ్రీమతి మేరుగు సుశీల, భర్త: శ్రీ యం.వి.రామకృష్ణ, డి.నెం.58-1-12/ఎ, మార్కెట్ వీధి, జగన్నాయక్‌పురం, కాకినాడ-533002. 7) శ్రీ కందుల మురళీ కృష్ణ, తండ్రి: కందుల వీర రాఘవయ్య, డి.నెం.2-40, రెవిన్యూ కాలనీ, దీటిగ, ఇంద్రపాలెం, కాకినాడ-533006. 8) శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, 8-61, పంచాయితీ వీధి, కాకినాడ అర్బన్, తురంగి, కాకినాడ-533016. 9) శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, డి.నెం.58-1-12/ఎ, మార్కెట్ వీధి, జగన్నాయక్‌పూర్, కాకినాడ-533002. 10) శ్రీ వాసుపల్లి శ్రీనివాస రావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య, డి.నెం.13-21, సుబ్బంపేట, యు.కొత్తపల్లి, ఉప్పాడ, కాకినాడ-533448.

అయ్యా,

తేది.27.02.2024న మా ద్వారా స్వాధీన పరచుకొంబడిన మెస్సర్స్ శ్రీ వీర సాయి బిల్డ్ మార్ట్, ప్రొప్రయిటర్: శ్రీ మదద శ్రీనివాస రావు, తండ్రి: శ్రీ యం.రామారావు, (ఖాతా నెం. 1426280000000867 + 1426808000000422 + 1426808000000481) ఖాతా యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తి ముందస్తు అమ్మకం ప్రకటన

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు మీకు ఈ విధంగా నోటీసు ఇచ్చినారు.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ది యాక్ట్) ప్రకారం **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) సెక్షన్ 13(2) లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది.30.09.2023** నాటికి చెల్లించవలసిన క్రెడిట్ ఫెసిలిటీ బకాయి సొమ్ము **రూ.3,06,49,546.87 పై.** (అక్షరాల మూడు కోట్ల ఆరు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల నలభై ఆరు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) (**A/c no.1426280000000867** నకు **రూ.2,32,90,821/- + A/c. no. 1426808000000422** నకు **రూ.22,91,198.87/- + A/c. no. 1426808000000481** నకు **రూ.50,67,545/-**) + వర్తించు వడ్డీ + సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు నోటీసు ముట్టిన 60 రోజుల లోపుగా చెల్లించవలసినదిగా **తేది.30-10-2023న డిమాండ్ నోటీసు** జారీ చేసినారు.

బకాయి సొమ్ము చెల్లించుటలో మీరు విఫలమైనందున SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన రూల్స్ నందలి రూల్ 8 (1) ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **తేది. 27-02-2024న** షెడ్యూలు ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనది. దిగువ సంతకందారు సదరు రూల్స్ లోని రూల్ 8(1) మరియు 8(2) ప్రకారం స్వాధీనత నోటీసు జారీ చేసినారు.

స్థిర సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత తీసుకున్న తరువాత, దిగువ సంతకందారు వాటిని విక్రయించాలని ప్రతిపాదించారు. సదరు రూల్స్ లోని రూల్ 8(6) ప్రకారం ఈ నోటీసు మీకు ఇవ్వబడినది, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత పైన తెలిపిన స్థిర సెక్యూర్డ్ ఆస్తులు సదరు రూల్స్ లోని రూల్ 8(5) ప్రకారం ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి.

(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

అయితే, తదుపరి చర్యలు నిలిపివేయడానికి **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ** యొక్క ఛార్జీకి లోబడి ఉన్న క్రెడిట్ ఫెసిలిటీ బకాయి మొత్తం **రూ.3,26,66,582.49 పై.** (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) (**A/c no.1426280000000867** నకు **రూ.2,49,77,151/- + A/c.no. 1426808000000422** నకు **రూ.23,94,571.18 పై + A/c. no. 1426808000000481** నకు **రూ.52,94,860.31 పై**) మరియు **తేది.01.03.2024** నుండి వర్తించు వడ్డీ + సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్ మరియు ఛార్జీలు చెల్లించవలెను. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా మీరు బకాయిలను చెల్లించుటలో విఫలమైనచో, దిగువ సంతకందారు అమోద యోగ్యమైన పైన తెలిపిన ఏదైనా పద్ధతులు ఉపయోగించుట ద్వారా సెక్యూర్డ్ స్థిరాస్తుల అమ్మకం కొనసాగించుటకు హక్కు కలిగియున్నారు.

దయచేసి గమనించండి ఈ నోటీసు SARFAESI చట్టం 2002 లోని రూల్స్ 8(6) నియమాల ప్రకారం జారీ చేయబడినది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూల్-1: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.1తోగల 275.03 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 74'-6" లేదా 22.70 మీ॥లు సర్వే నెం.307లోని వ్యవసాయభూమి, **తూర్పు:** 32'-4" లేదా 9.85 మీ॥లు సర్వే నెం.315లోని వ్యవసాయభూమి, **పడమర:** 34'-6" లేదా 10.51 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 73'-6" లేదా 22.40 మీ॥లు, ప్లాట్ నెం.2.

షెడ్యూల్-2: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.2తోగల 267.33 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 73'-6" లేదా 22.40 మీ॥లు, ప్లాట్ నెం.1, **తూర్పు:** 33'-0" లేదా 10.05 మీ॥లు సర్వే నెం.315లోని వ్యవసాయభూమి, **పడమర:** 33'-0" లేదా 10.05 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 72'-4" లేదా 22.04 మీ॥లు, ప్లాట్ నెం.3.

షెడ్యూల్-3: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.3తోగల 258.77 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 72'-4" లేదా 22.04 మీ॥లు, ప్లాట్ నెం.2, **తూర్పు:** 33'-0" లేదా 10.05 మీ॥లు సర్వే నెం.315లోని వ్యవసాయభూమి, **పడమర:** 33'-0" లేదా 10.05 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 71'-2" లేదా 21.68 మీ॥లు, ప్లాట్ నెం.4.

షెడ్యూల్-4: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.4తోగల 258.77 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 71'-2" లేదా 21.68 మీ॥లు, ప్లాట్ నెం.3, **తూర్పు:** 33'-0" లేదా 10.05 మీ॥లు సర్వే నెం.315లోని వ్యవసాయభూమి, **పడమర:** 33'-0" లేదా 10.05 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 70'-0" లేదా 21.33 మీ॥లు, ప్లాట్ నెం.5.

షెడ్యూల్-5: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.5తోగల 254.57 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 70'-0" లేదా 21.33 మీ॥లు, ప్లాట్ నెం.4, **తూర్పు:** 33'-0" లేదా 10.05 మీ॥లు సర్వే నెం.315లోని వ్యవసాయభూమి, **పడమర:** 33'-0" లేదా 10.05 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 68'-10" లేదా 20.98 మీ॥లు, ప్లాట్ నెంబ.6,7.

షెడ్యూల్-6: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.6తోగల 152.91 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 35'-2" లేదా 10.71 మీ॥లు, ప్లాట్ నెం.5, **తూర్పు:** 40'-0" లేదా 12.19 మీ॥లు సర్వే నెం.315లోని వ్యవసాయభూమి, **పడమర:** 40'-0" లేదా 12.19 మీ॥లు, ప్లాట్ నెం.7, **దక్షిణం:** 33'-8" లేదా 10.26 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-7: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.7తోగల 146.60 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 33'-8" లేదా 10.26 మీ॥లు, ప్లాట్ నెం.5, **తూర్పు:** 40'-0" లేదా 12.19 మీ॥లు, ప్లాట్ నెం.6, **పడమర:** 40'-0" లేదా 12.19 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 33'-8" లేదా 10.26 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-8: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రీ, తాళ్ళరేవు మండలం, జి.వేమవరం గ్రామం, జి.వేమవరం గ్రామ పంచాయితీ, యానాం రోడ్డు, గ్రీన్ వ్యాలి ఎదురుగా, సర్వే నెంబ.306/1, 306/2, 306/3, 306/4, 306/4బి, 306/5, 306/5బి, 306/4బి, మరియు 297/22లోని కామన్ లేఅవుట్ ప్లాన్ అనగా టియల్‌పి నెం.140/2015/ఆర్ ప్రకారం గల మొత్తం 31266 చ॥గజాలు (ఎ.6.46 సెంట్లు) లోని ప్లాట్ నెం.9తోగల 236.24 చ॥గజాల ఖాళీ నివాస స్థలం శ్రీ మదద రామారావు, తండ్రి: మదద సత్తిరాజు, శ్రీమతి కందుల రామలక్ష్మి, భర్త: శ్రీ కె.మురళీకృష్ణ మరియు శ్రీమతి కొప్పుల గోపి జ్యోతి, భర్త: శ్రీ కె.రామకృష్ణ, శ్రీ వాసుపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ వి.సీతారామయ్య మరియు శ్రీ మదద వెంకట సతీష్, తండ్రి: శ్రీ ఎం.సత్యానందం గార్ల పేరున ఉమ్మడిగా కలదు. **ఎంఓడి నెం.4087/2017, తేది.20-05-2017 ప్రకారం** బ్యాంకుకు సెక్యూర్డ్ చేయబడినది. **హద్దులు: ఉత్తరం:** 65'-0" లేదా 19.81 మీ॥లు, ప్లాట్ నెం.8, **తూర్పు:** 33'-0" లేదా 10.05 మీ॥లు సర్వే నెం.316లోని వ్యవసాయభూమి, **పడమర:** 33'-0" లేదా 10.05 మీ॥లు, 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 63'-10" లేదా 19.45 మీ॥లు, ప్లాట్ నెం.10.

